# రాగమై క్రాంతియై

మాదిరాజు రంగారావు

నాలో ప్రవహిస్తోంది నది
శుష్కమైన విషాద తలాన్ని ఆర్ద్రించేస్తూ
మలినమైన ఆలోచనల్ని స్నిగ్ధపరుస్తూ
గతిలో నిరంతరం ఆగని మానవ చరిత్రతో
మార్మిక క్షితిజం నుండి దిగి వాస్తవతలంపై
ప్రవహిస్తోంది నాలోనది.

తుపాను గాలికి కల్లోలమై ఎగసి పడుతూ
అపుడపుడూ తప్పని విధ్వంసక చరణంతో
బ్రతుకులో బీభత్స దృశ్యాలతో
కలహాలనూ యుద్ధాలనూ జ్ఞాపకం చేస్తూ
శరీర కణకణంలో ఆలోచనా పదపదంలో
ప్రసరించే విద్యుత్ నవరాగకళతో—

నాలో ప్రవహిస్తోంది నది
రాత్రి ఎంత చీకటి కురిసినా ఆక్రమించినా
తెల్లవారేసరికి ఏ జాడ అంటకుండా
పగటి ఇంద్ర జాలాల్ని, రాత్రి స్వప్నఖండాల్ని
అగాధంలోకి విసరి పారేసి
నాలో ప్రవహిస్తోంది జీవితం.

నాలో ప్రవహిస్తోంది నది
దాచిన సహస్రకాంతి బాహువుల్లోకి
క్షణం నుండి క్షణానికీ స్థలం నుండి స్థలానికీ
కదలిపోయే శరీరాల్ని గ్రహిస్తూ
మృదువుగా స్పృశిస్తూ అమృతమయంచేస్తూ
ప్రసరించే విద్యుత్ నవరాగంతో నాలో